www.aksharadarbar.com
అక్షర దర్బార్
voice of the people
శుక్రవారం 12, జూలై 2024
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక : 136 | పేజీలు : 05 | వెల : 05

కాంగ్రెస్ గూటికి ఎమ్మెల్యే ప్రకాశ్

సీఎం రేవంత్ సమక్షంలో చేరిక

బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగిలింది. గులాబీ దళం నుంచి కాంగ్రెస్ లోకి ఎమ్మెల్యేల వలసలు కొనసాగుతున్నాయి. రంగారెడ్డి జిల్లాలో బీఆర్ఎస్ కు చెందిన మరో ఎమ్మెల్యే కారు దిగారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో తన అనుచరులతో కలిసి ఆయన కాంగ్రెస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. – అక్షర దర్బార్, హైదరాబాద్

బరితెగింపు

రెడ్డిపురంలో అక్రమ వెంచర్!

- నిబంధనలకు విరుద్ధంగా నాలుగున్నర ఎకరాల్లో ఏర్పాటు
- కేవలం 30 అడుగుల వెడల్పుతో తాత్కాలిక రహదారులు
- మౌలిక సదుపాయాలు లేకుండానే దర్జాగా ప్లాట్ల విక్రయం
- కుడా అధికారుల అండతో రెచ్చిపోతున్న రియల్టర్లు
- స్వప్రయోజనాల కోసం ప్రభుత్వ ఆదాయానికి గండి
- నగరం నడిబొడ్డున యథేచ్ఛగా రియల్ దందా
- కుడా కొత్త చైర్మన్ అయినా అక్రమ దందాపై దృష్టి సారిస్తారా..?

02

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అక్రమ వెంచర్ల బాగోతం రోజుకోటి బయటపడుతోంది. ఎలాంటి అనుమతుల్లేకుండానే ఇక్కడ పుట్టగొడుగుల్లా అక్రమ వెంచర్లు పుట్టుకొస్తున్నాయి. ఇష్టారాజ్యంగా వెంచర్లు ఏర్పాటు చేస్తూ రియల్టర్లు అమాయకులను మోసం చేస్తున్నారు. వ్యవసాయ భూములను నివాస ప్రాంతాలుగా మార్చడం కోసం కొందరు అడ్డదారులు తొక్కుతున్నారు. రైతుల వద్ద అగ్గువకు సాగు భూములను కొనుగోలుచేసి వెంచర్లుగా మారుస్తున్నారు. నిబంధనలకు పాతరేసి ప్లాట్లు విక్రయిస్తూ రూ.కోట్లు దండుకుంటున్నారు. కుడా అధికారుల అండతోనే రియల్ వ్యాపారులు బరితెగిస్తున్నారని, ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండికొడుతున్నారనే ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. అనధికార వెంచర్లపై చర్యలు తీసుకునే నాథుడే లేకపోవడంతో నగరం నడిబొడ్డున మూడు వెంచర్లు.. ఆరు ప్లాట్లుగా రియల్ దందా సాగుతోంది. హనుమకొండలోని రెడ్డిపురంలో ఇలాంటి ఓ అక్రమ వెంచర్ వ్యవహారం తాజాగా వెలుగు చూసింది. జాతీయ రహదారికి సమీపంలో నాలుగున్నర ఎకరాల్లో ఈ వెంచర్ వెలిసింది. కొత్తగా కొలువుదీరిన కుడా చైర్మన్ఇనగాల వెంకట్రామిరెడ్డి అయినా ప్రజలను, ప్రభుత్వాన్ని మోసగిస్తున్న వెంచర్ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటారా..? లేదా గత పాలకవర్గం మాదిరి చూసీచూడనట్టు ఉంటారా..? అన్నది ప్రస్తుతం చర్చనీయాంశమైంది.

–అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి

పక్కా ప్లాన్..

- నెల రోజుల కిందటే వేట కొడవలి కొనుగోలు
- ప్రియురాలి హత్యకు స్కెచ్
- అడ్డొచ్చిన తల్లిదండ్రులు హతం
- పోలీసుల విచారణలో వెల్లడి
- భయాందోళనలో 16 చింతల తండా

03



పచ్చటి వాతావరణం, పాడి పంటలతో విరాజిల్లుతున్న ఆ పల్లె ఓ ప్రేమోన్మాది చేసిన ఘాతుకానికి ఉలిక్కిపడింది. ప్రమాదాలు ఎటువైపు నుంచి పొంచి ఉన్నాయో అని తెలియని భయానక పరిస్థితుల్లో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పక్కా ప్లాన్తో నెల రోజుల క్రితమే వేట కొడవలి కొనుగోలు చేసి తాను ప్రేమించిన అమ్మాయి తనకు కాకుండా పోతుందనే అక్కసుతో ఓ ప్రేమికుడు తనకు దక్కనిది ఎవరికి దక్కకూడదని దూరాలోచనతో ఎలాగూ తన ప్రియురాలని హత్య చేయాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో నెలరోజుల క్రితమే వేట గొడవలు ని కొనుగోలు చేసినట్లు పోలీసులు చేపట్టిన విచారణలో తేలింది. వరంగల్జిల్లా చెన్నారావుపేట మండలం 16 చింతల తండాలో గురువారం జరిగిన ప్రియురాలి తల్లిదండ్రుల జంటహత్య జిల్లాలో సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే.

– అక్షర దర్బార్, చెన్నారావుపేట

కుటుంబాన్ని పరామర్శిస్తున్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

భూసేకరణపై అపోహలొద్దు

- సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం..
- జయశంకర్భూపాలపల్లి కలెక్టర్రాహుల్ శర్మ
- గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూసేకరణపై రైతులతో సమావేశం

04

టాస్క్ఫోర్స్ దాడులు

- పరకాలలో 360 క్వింటాళ్ల బియ్యం, రూ.లక్ష 58 వేల విలువ గల గుట్కా పట్టివేత

03

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

- నిబంధనలకు విరుద్ధంగా నాలుగున్నర ఎకరాల్లో ఏర్పాటు
- కేవలం 30 అడుగుల వెడల్పుతో తాత్కాలిక రహదారులు
- మౌలిక సదుపాయాలు లేకుండానే దర్జాగా ప్లాట్ల విక్రయం
- కుడా అధికారుల అండతో రియల్టర్ల బరితెగింపు
- స్వప్రయోజనాల కోసం ప్రభుత్వ ఆదాయానికి గండి
- నగరం నడిబొడ్డున యథేచ్ఛగా రియల్ దందా
- కుడా కొత్త చైర్మన్ అయినా అక్రమ దందాపై దృష్టి సారిస్తారా..?

రెడ్డిపురంలో అక్రమ వెంచర్!

అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి:

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అక్రమ వెంచర్ల బాగోతం రోజుకోటి బయటపడుతోంది. ఎలాంటి అనుమతులులేకుండానే ఇక్కడ పుట్టగొడుగుల్లా అక్రమ వెంచర్లు పుట్టుకొస్తున్నాయి. ఇష్టారాజ్యంగా వెంచర్లు ఏర్పాటు చేస్తూ రియల్టర్లు అమాయకులను మోసం చేస్తున్నారు. వ్యవసాయ భూములను నివాస ప్రాంతాలుగా మార్చడం కోసం కొందరు అడ్డదారులు తొక్కుతున్నారు. రైతుల వద్ద అగ్గువకు సాగు భూములను కొనుగోలుచేసి వెంచర్లుగా మారుస్తున్నారు. నిబంధనలకు పాతరేసి ప్లాట్లు విక్రయిస్తూ రూ.కోట్లు దండుకుంటు న్నారు. కుడా అధికారుల అండతోనే రియల్ వ్యాపారులు బరితెగిస్తున్నారని, ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండికొ డుతున్నారనే ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. అనధి కార వెంచర్లపై చర్యలు తీసుకునే నాథుడే లేకపోవడంతో నగరం నడిబొడ్డున మూడు వెంచర్లు.. ఆరు ప్లాట్లుగా రియల్ దందా సాగుతోంది. హనుమకొండలోని రెడ్డిపు రంలో ఇలాంటి ఓ అక్రమ వెంచర్ వ్యవహారం తాజాగా వెలుగు చూసింది. జాతీయ రహదారికి సమీపంలో నాలుగున్నర ఎకరాల్లో ఈ వెంచర్ వెలిసింది. కొత్తగా కొలువుదీరిన కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి అయినా ప్రజలను, ప్రభుత్వాన్ని మోసగిస్తున్న వెంచర్ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటారా..? లేదా గత పాలకవర్గం మాదిరి చూసీచూడనట్టు ఉంటారా..? అన్నది ప్రస్తుతం చర్చనీయాంశమైంది.

నిబంధనలకు తూట్లు..

163వ నంబర్ హైదరాబాద్ – భూపాలపట్నం జాతీయ రహదారికి సమీపంలో అంటే సుమారు వంద మీటర్ల దూరంలో హనుమకొండలోని రెడ్డిపురం వద్ద నాలుగున్నర ఎకరాల్లో రియల్టర్లు ఇటీవల వెంచర్ ఏర్పాటు చేశారు. కుడా నిబంధనల ప్రకారం.. వెంచర్ నిర్వాహకులు ప్రభుత్వానికి నిర్దేశిత ఫీజు డబ్బు కట్టాలి. గ్రీనరీ కోసం పార్కుకు వెంచర్‌లో కొంత స్థలం కేటాయిం చాలి. అంతేకాదు వెంచర్‌లో రోడ్లు, డ్రైనేజీ, తగినన్ని విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి, తాగునీటి లాంటి మౌలిక సదుపాయాలు విధిగా కల్పించాల్సి ఉంటుంది. వీటిని పరిశీలించి కూడా అధికారులు నిబంధనల ప్రకారం ఉన్నాయని నిర్ధారణకు వచ్చి అనుమతులు ఇచ్చిన తర్వాతే వెంచర్ లోని ప్లాట్లను విక్రయించాలి. కానీ, రెడ్డిపురంలో అక్రమంగా వెలిసిన ఈ వెంచర్ లో మౌలిక వసతులేవీ లేవు. కుడా నుంచి అనుమతులు పొందకుండా రియల్టర్లు కేవలం 30 అడుగుల వెడల్పుతో తాత్కాలిక రహదారులు వేశారు. నామ్‌కే వాస్తేగా పనులు చేసి ప్లాట్లను భాజాప్తాగా అమ్మకానికి మార్కెట్ లో పెట్టారు. నిబంధనలు భేఖాతర్ చేసి అరచేతిలో స్వర్గాన్ని చూపుతూ గజం లెక్కన కొనుగోలుదారులకు ప్లాట్లు అంటగడుతున్నారు. నాన్ లేఅవుట్ అయినా వీటిని రిజిస్ట్రే షన్ చేపిచ్చే బాధ్యత తమదేనంటూ కొనుగోలుదారులకు భరోసా ఇస్తున్నారు.

సర్కారు ఖజానాకు చిల్లు

ఎక్కడో మారుమూలన కాదు.. నగర నడిబొడ్డున హైవే సమీపంలో తమ కళ్ల ముందే ఓపెన్ గా అక్రమ వెంచర్ రూపుదిద్దుకోవడం, దర్జాగా ప్లాట్ల అమ్మకాలు అక్రమాలు జరుగుతున్నా అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తుండటం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. అయితే.. కుడా అధికారుల అండతోనే రియల్టర్లు ఈ అక్రమ దందాను అడ్డూ అదుపు లేకుండా సాగిస్తున్నట్లు తెలిసింది. వివిధ స్థాయిల్లో రియల్టర్లు ముడుపులు ముట్టజెపుతూ అన్ని పనులు అను కున్నట్లు చేసుకుపోతున్నారనే ఆరోపణలున్నాయి. ఓ పక్క ఆదాయ మార్గాలు పెంచేందుకు ప్రభుత్వం కృషిచే స్తుంటే... మరోపక్క ఇలాంటి అక్రమార్కుల వల్ల ప్రభుత్ వానికి లేఔట్ ద్వారా ఫీజు రూపంలో రావాల్సిన ఆదాయం కూడా దక్కకుండా పోతుంది. తద్వారా ప్రభుత్వ ఖజానాకు పెద్ద మొత్తంలో చిల్లు పడుతుంది.

దందాకు సహకారం..

ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు తీసుకో కుండా రెడ్డిపురంలో అక్రమంగా నాలుగున్నర ఎకరాల్లో వెలిసిన వెంచర్ కు స్థానికంగా కొందరి అండ కూడా ఉన్నట్లు తెలిసింది. ముఖ్యంగా స్థానిక ప్రజాప్రతినిధుల్లో కొందరి సహకారం ఈ వెంచర్ ఏర్పాటుచేసిన రియల్టర్లకు ఉన్నట్లు తెలిసింది. అందువల్లే ఇప్పటివరకు ఆటంకం లేకుండా ఈ వెంచర్ లో అక్రమ దందా సాగుతున్నట్లు సమాచారం. ఈ వెంచర్‌పై జిల్లా కలెక్టర్, కుడా వీసీ, వైస్ చైర్మన్, ఇతర ఉన్నతాధికారులు దృష్టిసారించాల్సిన అవసరం ఉంది. అమాయక ప్రజలు తెలియక ఈ అక్రమ వెంచర్ లో ప్లాట్లను కొంటూ మోసపోతున్నారని తెలిసింది. ప్రధానంగా తమ స్వప్రయోజనాల కోసం ప్రభుత్వ ఆదాయానికే గండికొడుతున్న రియల్టర్లు సాగిస్తున్న ఈ అక్రమ బాగోతానికి కూడా చైర్మన్ గా కొద్ది రోజుల క్రితం బాధ్యతలు చేపట్టిన ఇనుగాల వెంక టరామిరెడ్డి దృష్టి సారించాలనేది స్థానికుల ఆకాంక్ష. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అక్రమ వెంచర్ లోని ప్లాట్లు రిజిస్ట్రేషన్ కాకుండా చర్యలు తీసుకోవా లని స్థానికులు కోరుతున్నారు.

16న కలెక్టర్లతో సీఎం కాన్ఫరెన్స్

- తొమ్మిది అంశాలతో ఎజెండా ఖరారు
- హాజరు కానున్న సీపీలు, ఎస్పీలు

అక్షర దర్బార్, హైదరాబాద్: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఈనెల 16న సచివాలయంలో కీలక సమావేశం జరగనుంది. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, పోలీసు కమిషనర్లతో నిర్వహించే రాష్ట్రస్థాయి కాన్ఫరెన్స్‌లో పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. దీనికి సంబంధించిన అజెండాను రాష్ట్ర ప్రభు త్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతికుమారి ఖరారు చేశారు. మొత్తం 9 అంశాలపై సమావేశంలో చర్చించనున్నారు. వాటికి సంబంధించిన వివరాలతో హాజరుకావాలని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, పోలీసు కమిషనర్లను సీఎస్ ఆదేశించారు. అజెండా లోని అంశాలు ప్రజాపాలన, ధరణి, వ్యవసాయం, ఆరోగ్యం– సీజనల్ వ్యాధులు, వన మహోత్సవం, మహిళా శక్తి, విద్య, శాంతిభద్రతలు, డ్రగ్స్ నిర్మూలన క్యాంపెయిన్.

కేజ్రీవాల్ కు ఊరట

- మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన సుప్రీంకోర్టు

అక్షర దర్బార్, ఢిల్లీ : మద్యం కుంభకోణం కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు ఊరట లభించింది. ఈకేసులో ఆయనకు సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. తన అరెస్టును సవాల్ చేస్తూ కేజ్రీవాల్ దాఖలుచేసిన పిటిషన్‌ను కోర్టు విస్తృత ధర్మాసనానికి బదిలీ చేసింది. అయితే, బెయిల్ లభించినా సీబీఐ కేసులో అరెస్టయినందున కేజ్రీవాల్ తీహార్ జైల్లోనే ఉండనున్నారు. గత నెల 27వ తేదీన ఢిల్లీ లిక్కర్ కేసులో కేజ్రీవాల్‌ను సీబీఐ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఢిల్లీ మద్యం విధానం మనీలాండరింగ్ కేసులో ఏప్రిల్ 9న ఢిల్లీ హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులను కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో సవాలు చేశారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్త నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం కేజ్రీవాల్ పిటిషన్ పై విచారణ జరిపింది. కేజ్రీవాల్, ఈడీ వాదనల అనంతరం మే 17 న తీర్పును సుప్రీంకోర్టు రిజర్వ్ చేసింది. ఆ తరవాత జూన్ 20న కేజ్రీవాల్‌కి రౌస్ అవెన్యూ కోర్టు సాధారణ బెయిల్ మం జూరు చేయగా... మరుసటి రోజే ఢిల్లీ హైకోర్టు స్టే ఇచ్చింది.

హనుమకొండలో ట్రాఫిక్ మళ్లింపు : ఏసీపీ

అక్షర దర్బార్, హనుమకొండ: హనుమకొండలోని అశోక జంక్షన్ నుంచి డిస్ట్రిక్ట్ బస్టాండ్ వెళ్లే మార్గంలో రోడ్డు మరమ్మ త్తులు నిర్వహించేందుకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరే షన్ అధికారులు నిర్ణయించడంతో నేటి అర్ధరాత్రి నుండి ఆదివారం ఉదయం వరకు ఈ రోడ్డు మరమ్మత్తులు జరగను న్నందున ఈ మార్గాన్ని తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు వరంగల్ పోలీసు కమిషనరేట్ ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ వెల్లడించారు. ఈ నేపథ్యంలో బస్టాండ్ కు వెళ్లే వాహనదారులు ఏసియన్ మాల్, బాల సముద్రం, హనుకొండ చౌరస్తా నుంచి బాలాంజనేయ దేవాలయం మీదుగా డిస్ట్రిక్ట్ బస్టాండ్ కు చేరుకో వాల్సి ఉంటుందని ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు.

పారిశుధ్యం నిర్వహణపై పట్టించుకోని కార్యదర్శి

మద్దులపల్లి గ్రామస్తుల ఆందోళన

అక్షర దర్బార్, మహాదేవపూర్ : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్యంపై జిల్లా కలెక్టర్ పదే పదే హెచ్చరించినా మండలం లోని గ్రామాల్లో కార్యదర్శులు పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని మద్దు లపల్లిలో పారిశుధ్యం నిర్వహించి బ్లీచింగ్ చేయాలని గ్రామస్తులు కార్యదర్శిని కోరగా ఆమె తనకు సంబంధం లేనట్లు వ్యవహరిం చిందని, గ్రామంలో గత కొద్ది రోజుల క్రితం ఓ కుటుంబంలో వ్యక్తి మరణించగా గ్రామంలో బ్లీచింగ్ చేయాలని గ్రామస్తులు కోరగా.. మీరు ఎక్కడ చెప్పుకుంటారో చెప్పుకోండి.. నాకేం సంబంధం లేదు.. నాకు తెలియదు అంటూ నిర్లక్ష్యపు సమాధానం చెప్పినట్లు గ్రామస్తులు తెలిపారు. కార్యదర్శిపై వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

360 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

- పరకాలలో టాస్క్ ఫోర్స్, పోలీసులు సంయుక్త దాడులు
- రూ.10 లక్షల విలువైన బియ్యం..
- రూ.లక్షా 58 వేల విలువైన గుట్కా స్వాధీనం

పీడీఎస్ బియ్యం, నిషేధిత గుట్కా ప్యాకెట్లను పట్టుకున్న పోలీసులు

అక్షర దర్బార్, పరకాల : భారీ స్థాయిలో పీడీఎస్ బియ్యం అక్రమంగా నిల్వ ఉంచారన్న సమాచారం మేరకు శుక్రవారం టాస్క్ ఫోర్స్, పరకాల పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి సుమారు రూ.9.50 లక్షల విలువ గల 360 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యంతో పాటు డీసీఎం వ్యాన్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. ప్రభుత్వం పేదలకు ఉచితంగా పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని కొందరు అక్రమంగా నిల్వ ఉంచి, తరలిస్తున్నారన్న పక్కా సమాచారం మేరకు సీపీ అంబర్ కిషోర్ ఝా ఆదేశాలతో టాస్క్ ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ ఆధ్వర్యంలో వరంగల్ కమిషనరేట్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో దాడులు నిర్వహించి నలుగురిని అరెస్ట్ చేశారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో నడికూడ మండలానికి చెందిన తూర్పాటి ఐలయ్య, చర్లపల్లి గ్రామానికి చెందిన బండి శంకర్, బండి కుమార్, కామారెడ్డి పల్లికి చెందిన కొమ్మిడి మధుకర్ రెడ్డిని అరెస్టు చేశారు. అదేవిధంగా రూ.1.58 లక్షల విలువ చేసే ప్రభుత్వం నిషేధిత పొగాకు ఉత్పత్తులను రెపాల చంద్రశేఖర్ గుప్తా నుండి స్వాధీనం చేసుకున్నారు. దాడుల్లో టాస్స్ ఫోర్స్ ఏసీపీ మధుసూదన్, ఇన్స్ స్పెక్టర్ ఎస్.రవికుమార్, ఎస్సై నిస్సార్ పాషా, ఏఎస్సై పీవీ రావు, హెడ్ కానిస్టేబుల్ కృష్ణ, కానిస్టేబుల్ నవీన్, అంజయ్య, నరేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



పెద్దమ్మ తల్లికి మొక్కులు చెల్లిస్తున్న ఎమ్మెల్యే దొంతి

ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు

అక్షర దర్బార్, నర్సంపేట : నర్సంపేట పట్టణంలోని పెద్దమ్మ ఆలయంలో శుక్రవారం పెద్దమ్మ తల్లి బోనాలను ముదిరాజ్ సోదరులు వైభవంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మడేలయ్యా వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

నర్సంపేట పట్టణంలోని రజకుల కులదైవం మడేలయ్య పండుగ ఉత్సవాల్లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో కుల పెద్దలు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలి

కాళేశ్వరం ఎస్సై చక్రపాణి

అక్షర దర్బార్, మహాదేవపూర్ : విద్యార్థులు, యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని కాళేశ్వరం ఎస్సై చక్రపాణి అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్ వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశలో చెడు వ్యసనాలకు బానిస కాకుండా విద్యపై దృష్టి సారిస్తే జీవితం బాగుంటుందని అన్నారు. గ్రామాల్లో ఎవరైనా డ్రగ్స్ విక్రయించినా, సేవించినా తమకు సమాచారం అందించాలని. అదేవిధంగా లైసెన్సు లేకుండా డ్రైవింగ్ చేయొద్దని, రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కౌన్సిలర్ రజినీ నవీన్

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

అక్షర దర్బార్, పరకాల : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని 13వ వార్డ్ కౌన్సిలర్ శనిగరపు రజినీ నవీన్ అన్నారు. పట్టంలోని 13వ డివిజన్ జ్యోతి కాన్వెంట్ స్కూల్లో పిల్లలకు పరిశుభ్రతపై అవగాహన సదస్సును నిర్వహించారు. ముఖ్య అతిథిగా కౌన్సిలర్ శనిగరపు రజినీ నవీన్ హాజరై మాట్లాడుతూ.. స్కూల్ పరిసరాలు శుభ్రంగా ఉంచాలని, వర్షాకాలంలో దోమలు వ్యాప్తి చెందకుండా బ్లీచింగ్ వేస్తూ ఉండాలని యాజమాన్యానికి సూచించారు.

బాధిత విద్యార్థినికి ఆర్థిక సాయం..

అక్షర దర్బార్, కేసముద్రం : కేసముద్రం గిరిజన బాలికల గురుకుల కళాశాల భవనం పైనుండి ప్రమాదవశాత్తు కింద పడి తీవ్రంగా గాయపడిన విద్యార్థిని పవిత్రను కళాశాల చైర్మన్ బొట్టు రమేష్ శుక్రవారం పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థిని పవిత్ర త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం పేరెంట్స్ కమిటీ సభ్యుల సహకారంతో రూ.46,100 సేకరించి బాలిక వైద్య ఖర్చుల నిమిత్తం విద్యార్థిని తండ్రికి అందజేశారు. దాతలు ముందుకొచ్చి నిరుపేద విద్యార్థినికి ఆర్థిక సాయం అందించాలని కోరారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు బానోతు రవి, కమిటీ సభ్యులు ధరంసోత్ బాలు నాయక్, బాలు, లాలు సింగ్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత పరకాలకు సహకరించాలి

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

అక్షర దర్బార్, పరకాల : పరకాల నియోజవర్గాన్ని గుడుంబా, గంజాయి, డ్రగ్స్ రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు అధికారులు సహకరించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కోరారు. శుక్రవారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలో డ్రగ్స్, గంజాయి, గుడుంబా అక్రమ రవాణా, నిర్మూలనకు పోలీస్, ఎక్సైజ్, రెవెన్యూ శాఖ అధికారులతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గుడుంబా అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్ఠ చర్యలు చేపట్టాలని, దీనికి రెవెన్యూ, పోలీసు, ఎక్సైజ్ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. డ్రగ్స్ విక్రయించిన, సేవించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. నాటు సారాయికి ఉపయోగించే బెల్లం, పటిక అమ్మేవారిని ముందే గుర్తించి బైండోవర్లు చేయాలన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి తెచ్చేవారిని కఠినంగా శిక్షించాలని తెలిపారు.

ప్రియురాలి హత్యకు పక్కా ప్లాన్

- నెల రోజుల క్రితమే వేట కొడవలి కొనుగోలు
- అడ్డొచ్చిన తల్లిదండ్రులపై దాడితో హతం
- పోలీసుల విచారణలో వెల్లడి

అక్షర దర్బార్, చెన్నారావుపేట : పచ్చటి పాడి పంటలతో విరాజిల్లుతున్న ఆ పల్లెలో ఓ ప్రేమోన్మాది చేసిన ఘాతుకానికి పల్లెజనం ఉలిక్కిపడింది. తాను ప్రేమించిన అమ్మాయి తనకు కాకుండా పోతుందనే అక్కసుతో ఓ ప్రేమికుడు ప్రియురాలి హత్యకు పథకం వేశాడు. ఈ క్రమంలో నెలరోజుల క్రితమే వేట గొడవలి కొనుగోలు చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది..

హత్యకు పక్కా ప్లాన్...

ప్రియురాలిని అంతమొందించేందుకు హంతకుడు నాగరాజు పక్కా ప్లాన్ వేసినట్లు ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ తెలిపారు. తాను కొనుగోలు చేసిన వేట కొడవలితో ఓ స్నేహితుడి సాయంతో పదహారు చింతల తండాలోని ప్రియురాలు ఇంటికి బుధవారం అర్ధరాత్రి చేరుకున్నాడు. గాఢ నిద్రలో ఉన్న దీపికపై వేటకొడవలితో దాడి చేయగా భయంతో కేకలు వేసింది. దీంతో అడ్డుకోబోయిన తల్లిదండ్రులపై విచక్షణారహితంగా దాడి చేయడంతో వారు మృతి చెందారు.

నిందితుడిని శిక్షించాలి..

ఇద్దరి ప్రాణాలను బలిగొన్న హంతకుడు నాగరాజును కఠినంగా శిక్షించాలని ప్రజాసంఘాల నాయకులు, గిరిజన సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు. కాగా, తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న దీపిక, మదన్ ను పలు పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పరామర్శించారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

పదహారు చింతల తండా గ్రామంలో ప్రేమోన్మాది దాడిలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శుక్రవారం పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. హంతకుడికి కఠిన శిక్ష పడేలా చూస్తామని హామీ ఇచ్చారు. బాధిత పిల్లలకు ప్రభుత్వం తరుపున రూ.నాలుగు లక్షల ఇరవై ఐదు వేలు ఎక్స్ గ్రేషియా అందించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పిల్లల చదువులకు, వారి రక్షణకు ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని భరోసా ఇచ్చారు.

వంద శాతం పంట నమోదు చేపట్టాలి

కలెక్టర్ రాహుల్ శర్మ

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : జిల్లాలో వంద శాతం పంట నమోదు చేపట్టాలని కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో వ్యవసాయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతు భరోసా, రైతు భీమా, పీఎం కిసాన్ లాంటి పథకాలను క్షేత్ర స్థాయిలో రైతులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ఎరువుల కొరత లేకుండా చూడాలని, ఎరువుల కృత్రిమ కొరత, అధిక ధరకు విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. అధిక దిగుబడి వచ్చే లాభసాటి పంటలు, మార్కెట్ లో డిమాండ్ ఉన్న పంటలపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఏదేని సహాయతకు జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్ 7288894787 నంబర్ కు నేరుగా కాల్ చేయాలని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో డీఏవో విజయభాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ శర్మ

రైతులకు మెరుగైన పరిహారం అందిస్తాం..

గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూసేకరణపై రైతులు ఎలాంటి అపోహలు చెందొద్దని, మెరుగైన పరిహారం అందించే విధంగా కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణానికి భూసేకరణపై టేకుమట్ల, చిట్యాల, మొగుళ్లపల్లి మండలాలకు చెందిన రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 3 మండలాల పరిధిలోని 13 గ్రామాల గుండా 130.5 ఎకరాలు సేకరిస్తున్నామని అన్నారు. రైతుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా న్యాయం చేస్తామని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మంగీలాల్, నేషనల్ హైవే ఈఈ మనోహర్, రైతులు పాల్గొన్నారు.

పది నెలలుగా 'మధ్యాహ్న' బిల్లులు రాలే

- అప్పు చేసి అన్నం పెడుతున్నాం
- సకాలంలో బిల్లులు చెల్లించాలని మధ్యాహ్న భోజన కార్మికుల వేడుకోలు

అక్షర దర్బార్, మల్హర్ : తాడిచర్ల మండలంలోని రామారావుపల్లి ప్రైమరీ పాఠశాలలో అప్పులు చేసి విద్యార్థులకు అన్నం పెడుతున్నామని, పది నెలలుగా బిల్లులు రాక అనేక ఇబ్బందులు పడుతున్నామని మధ్యాహ్న భోజన కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. పది నెలలుగా నుంచి బిల్లులు రాకపోవడంతో అప్పులు పెరిగి కిరాణాదుకాణం యజమానులు సరుకులు కూడా ఇవ్వడం లేదని వాపోయారు. ఉపాధ్యాయులను అడిగితే వస్తాయి అంటున్నారని అప్పులు పెరిగి పెట్టుబడి పెట్టలేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నట్లు వారు ఆందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వం నుంచి కేవలం బియ్యం మాత్రమే సరఫరా చేస్తున్నారు. గుడ్డు, కిరాణా సరుకులు కూడా సరఫరా చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. మాకు రావాల్సిన గౌరవ వేతనం కూడా రాలేదు. ముందుస్తుగా పెట్టుబడి పెట్టలేక ఇబ్బందులు పడుతున్నామని, ఇప్పటికైనా బిల్లులు సకాలంలో చెల్లించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

అక్షర దర్బార్, ఖానాపూర్ : బాల్యమిత్రుడు మృతిచెందడంతో అతడి కుటుంబానికి అండగా నిలిచారు పదో తరగతి పూర్వ విద్యార్థులు. వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం మంగళవారిపేట గ్రామం వేపచెట్టు తండాకు చెందిన అజ్మీరా సురేష్ కొద్ది నెలల క్రితం అనారోగ్యంతో మృతిచెందాడు. దీంతో అతడి కుటుంబం దిక్కులేనిదైంది. నిరుపేద కుటుంబం కావడంతో ఆర్థిక ఇబ్బందులతో ఉన్న ఆ కుటుంబాన్ని అశోక్ నగర్ గురుకుల 2006–2007 బ్యాచ్ పూర్వ విద్యార్థులు శుక్రవారం పరామర్శించారు. అంతేకాకుండా రూ.51,702 వేలను ఆ కుటుంబానికి అందించారు. మృతుడికి భార్య జ్యోతి, ఇద్దరు కుమార్తెలు లక్షిత, దీక్షిత, తల్లిదండ్రులు వాలా, సాజీ ఉన్నారు.

స్నేహితుడి కుంటుంబానికి ఆర్థిక సాయం చేస్తున్న పూర్వ విద్యార్థులు

మంత్రికి పూలకుండిని అందజేస్తున్న ఆర్ఎం

మంత్రి సురేఖను కలిసిన ఆర్టీసీ ఆర్ఎం

అక్షర దర్బార్, వరంగల్: మంత్రి, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖను ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి విజయభాను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా నిర్మించనున్న వరంగల్ బస్టాండ్ పనులు త్వరితగతిన చేపట్టాలని ఆయన మంత్రిని కోరారు. ఆర్ఎం వెంట వరంగల్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ కే.భాను కిరణ్, హన్మకొండ డిపో మేనేజర్ భూక్యా ధరంసింగ్ ఉన్నారు.

పాకాల నుంచి సాగునీరు విడుదల

అక్షర దర్బార్, నర్సంపేట : వర్షాకాలం పంట సాగుకు పాకాల సరస్సు నీటిని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాకాల కట్టమైసమ్మకు ప్రత్యేక పూజలు చేసి విడుదల చేశారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ.. పాకాల సరస్సు ఈ ప్రాంత రైతుల పాలిట కల్పతరువని, రైతులకు ఇబ్బందులు లేకుండా చివరి ఆయకట్టు వరకు నీటిని అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్ రావు, మాజీ జెడ్పీటీసీ ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు పాల్గొన్నారు.

నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే దొంతి

రాఘవ రెడ్డికి కేఆర్ శుభాకాంక్షలు

అక్షర దర్బార్, హైదరాబాద్: రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డిని శుక్రవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ఇటీవల రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులై బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. ఎమ్మెల్యే వెంట విష్ణువర్ధన్, ప్రొఫెసర్ బన్న ఐలయ్య, తదితరులు ఉన్నారు.

జంగాను సన్మానిస్తున్న ఎమ్మెల్యే నాగరాజు

విద్యుదాఘాతంతో కార్మికుడు మృతి

- జనగామ జిల్లాలో విషాదం

అక్షర దర్బార్, లింగాలఘణపురం: జనగామ జిల్లా లింగాలఘణపురం మండలం వనపర్తి గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. విద్యుత్ సరఫరాలో లోపాన్ని సరి చేసేందుకు స్తంభం ఎక్కిన తాత్కాలిక కార్మికుడు కుక్కల మల్లేష్ విద్యుత్ ఘాతానికి గురై స్తంభంపైనే మృతి చెందాడు. లింగాల ఘణపురం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మల్లేష్ మృతదేహాన్ని విద్యుత్ స్తంభంపై నుంచి కిందకు దింపి పోస్ట్ మార్టం కోసం జనగామకు తరలించారు. ఈ ఘటనపై విచారణ జరుపుతున్నారు.

అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో పోలీస్, రెవెన్యూ, మైనింగ్, రవాణా, టీజీఎండీసీ, జాతీయ రహదారులు, భూ గర్భ జలవనరుల శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో పలుచోట్ల అక్రమంగా నిలువ చేసిన ఇసుక రీచ్ లను గుర్తించాలని, అక్రమంగా ఇసుక నిల్వ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తహసిల్దార్లను, పోలీస్ అధికారులను ఆదేశించారు.

దుగ్గొండి ఎస్సైగా వెంకటేశ్వర్లు

అక్షర దర్బార్, దుగ్గొండి : దుగ్గొండి ఎస్సైగా నీలోజు వెంకటేశ్వర్లు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన జక్కుల పరమేశ్వర్ వరంగల్ వీఆర్ కు బదిలీ కాగా ఆయన స్థానంలో వంగర పీఎస్ నుండి బదిలీపై వచ్చిన నీలోజు వెంకటేశ్వర్లు నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఎస్సై వెంకటేశ్వర్లుకు సిబ్బంది, ప్రజా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్సైగా బాధ్యతలు స్వీకరిస్తున్న వెంకటేశ్వర్లు